
01 page 22_01 page 22.qxd 11/16/2026 10:33 PM Page 1

కర్నూలు | నంద్యాల వార్త
17 నవంబర్ 2026 మంగళవారం పేజీలు 4

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల షెడ్యూల్

: ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్లు
: 29న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాలు
: జిల్లాలో 9 మండలాల్లో ఎన్నికల నిర్వహణ

కర్నూలు, నవంబర్ 16, ప్రభాతవార్త :
గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. కర్నూలు జిల్లాలోని 9 మండలాల్లో ఈ విడత ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, 29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి వివరాలు వెల్లడించారు. ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ, 21న ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరించిన నామినేషన్లపై 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. 23న అప్పీళ్లను పరిష్కరిస్తారు. 24న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు. 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించడంతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. అవసరమైన ప్రాంతాల్లో 30న రీపోలింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. రెండో విడతలో ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని కోసిగి, కౌతాళం, మంత్రాలయం, పెద్దకడబూరు, గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. కర్నూలు రెవెన్యూ



డివిజన్ పరిధిలోని కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లోనూ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 9 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేపట్టనున్నారు.

లక్షదీపోత్సవం.. పుష్కరిణి హారతి..!

శ్రీశైలం ప్రాజెక్టు, నవంబర్ 16, ప్రభాతవార్త.:
కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం నాడు పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సం మరియు పుష్కరిణిహారతి నిర్వహించబడునున్నాయని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణా ధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
లక్షదీపోత్సవం:
ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.
పుష్కరిణి హారతి (దశవిధ హారతులు):
అదేవిధంగా సోమవారం సాయంత్రం గం. 6.30ల నుండి ముందుగా శ్రీస్వామి అమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయన్నారు. కాగా ఈ కార్యక్రమానికి శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించ బడ్డాయని తెలిపారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరుగుతుందన్నారు.
దశహారతులు దర్శనఫలం
1.ఓంకారహారతి : పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం.ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించ బడతాయి. సకల శుభాలు కలుగుతాయి.
2.నాగహారతి :ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి.









సంతానం కలుగుతుంది.
3.త్రిశూలహారతి : ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడతాయి.
4.నందిహారతి : ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.
5.సింహహారతి : ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.
6.సూర్య హారతి : ఈ సూర్య హారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లభిస్తుంది.
7.చంద్రహారతి :ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.
8.కుంభహారతి:ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి.సంపదలు కలుగుతాయి.
9.నక్షత్రహారతి : ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది.
10.కర్పూరహారతి : ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి.

పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల..
విజయమే లక్ష్యంగా.. పనిచేయాలి

: గ్రామస్థాయికి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనను తీసుకెళ్లాలి - మంత్రి బీసీ

కోయిలకుంట్ల నవంబర్ 16 ప్రభాతవార్త
రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కోయిలకుంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోయిలకుంట్ల మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న పంచాయతీ ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపిక, పార్టీల మధ్య సమన్వయం, అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజాదరణ కలిగి, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పాటు స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న సమర్థులైన అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని, కూటమి పార్టీల నాయకులందరి అభిప్రాయాలతో సమష్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఈ ప్రభుత్వ ప్రగతి, ప్రజా సంక్షేమ లక్ష్యాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు వివరించి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా కూటమి శ్రేణులు నిలవాలని కోరారు.ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య ఎలాంటి విభేదాలకు తావులేకుండా ఐక్యతతో ముందుకు సాగాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి



గ్రామానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని, నాయకులు, కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తూ ఎన్నికల ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని సూచించారు.వైసీపీకి మరోసారి ప్రజలు గుణపాఠం చెప్పాలిగత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.పంచాయతీలు గ్రామీణ ప్రగతికి పునాదులని, ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వం అవసరమని అన్నారు. అందుకు అనుగుణంగా ప్రజల నమ్మకాన్ని పొందిన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పటిష్ట ప్రణాళికతో ఎన్నికల బరిలోకి దిగాలని కూటమి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో కార్తీక శోభ..!

- రెండురాష్ట్రాల భక్తుల రాకతో కిక్కిరిసిన ఆలయం



కొత్తపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్తఃి
కార్తీక మాసం తొలి సోమవారం వేళ కొత్తపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేతం సంగమేశ్వర ఆలయం భక్తుల కోలాహలంతో మారు మోగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వందలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆప్రాంతమంతా అధ్యాత్మిక శోభ సంతరించుకుంది.
ఎల్‌నినో ప్రభావంతో ముందే బయటపడిన క్షేతంఃి
సాధారణంగా శ్రీశైల జలాశయ నీటిమట్టం ఆధారంగా సంగమేశ్వర ఆలయం ఏడాది సుమారు అరు నెలలు నీటి మునిగి ఉండి కేవలం నాలుగు నెలల మాత్రమే భక్తులకు దర్శనం ఇస్తుంది. అయితే ఈఏడాది ఎల్‌నినో ప్రభావంతో శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఊహించని విధంగా తగ్గింది. దీంతో కృష్ణమ్మ ఒడిలో 45 రోజుల వ్యవధిలోనే ఏకంగా మూడు నెలలు ముందుగానే ఆలయం పూర్తిగా బయటపడింది.
మూడు నెలల ముందే సంగమేశ్వరుని దర్శన భాగ్యం..
కార్తీకమాసంలో జల దిగ్భందంలో ఉండాల్సిన సంగమేశ్వరుడు ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి కార్తీక మాసంలోనే భక్తులకు దర్శనమివ్వడం విశేషం. మూడు నెలల మందు తమ అరాధ్య దైవం వేపదార శివలింగాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అరుదైన భాగ్యం కలగడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
కిక్కిరిసిన సంగమేశ్వర క్షేతంఃి కార్తీక మాసం తొలి సోమవారం పర్వదినం కావడంతో ఆలయం ముందే బయటపడడంతో ఏపీ, తెలంగాణ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమ ప్రాంతమైన ఇక్కడ నదితీరంలో భక్తులు స్నానాలు అచరించి దీపారాధనలతో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.
పురోహితుల అవేదన - వర్షాలు కరువు ముప్పుఃి
ఈపరిణామంపై ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఆలయం బయటపటి భక్తులకు దర్శనమిస్తున్నందుకు సంతోష ంగా ఉన్నప్పటికి మరోవైపు వర్షాలు లేకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనపడి కృష్ణా పరివాహక ప్రాంతాల్లో నీటివనరులు అడుగంటడంతో తీవ్ర అందోళన కలిగిస్తుంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో పంటలు పండకపోవడమే కాకుండా తాగేందుకు గుక్కెడు నీళ్లు దొరుకుతాయో లేదో అన్న భయాందోళనలు స్థానిక రైతుల్ని ప్రజలను వెంటాడుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైఫరిత్యాల కారణంగా ఇలాంటి చారిత్రాత్మక క్షేత్రాలు ముందుగా బయట పడుతున్నా తాగు సాగునీటి కరువు ముప్పు ముంచుకోస్తుండడం బాధకరమని పేర్కొన్నారు.



జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు.. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఈ నెల 20న ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

నంద్యాల, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి :
ఈ నెల 20న నిర్వహించనున్న జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా వేదిక (డయాస్), సమావేశ మందిరంలో టేబుళ్ల ఏర్పాటు, సభ్యుల సీటింగ్, సంబంధిత



అధికారుల స్థానాలు తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించి మొత్తం మూడు పదవుల భర్తీకి అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల నిబంధనల ప్రకారం సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా పరిషత్ సీఈఓ శివశంకర్, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఎంపీడీఓ సుగుణ తదితరులు పాల్గొన్నారు

పారుమంచాల గ్రామంలో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, నగదు చోరీ

జూపాడుబంగ్లా,నవంబర్ 16,ప్రభాతవార్త:
జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్ పరిధిలోని పారుమంచాల గ్రామంలో వడ్ల ఉస్మాన్‌బాష ఇంటిలో దొంగలు పడి బీరువాను పగులగొట్టి బంగారు, నగదును దోచుకెళ్ళినట్లు భాధితులు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం మండ్లెం గ్రామంలో తన మామగారి ఇంటికెళ్ళి సోమవారం తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలను పగుల గొట్టి ఉండడంతో దొంగలు పడినట్లు గుర్తించి లోపలికి వెళ్ళి చూడగా బీరు భద్రంగా ఉంచిన ఒక 30 తులాల



వెండి, ఒక జత వెండి పట్టీలు 20 తులాలు, కాళ్ళ కడియాలు అరకేజీ, ఒక జత బంగారు జుంకీలు అర తొలం, మరియు రూ.20 వేలు నగదు దోచు కెళ్ళినట్లు భాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

రాష్ట్రంలో 30 ఏళ్ళు కూటమి ప్రభుత్వం ఉంటుంది

- నూతన శివాలయానికి ఎం.పి.భూమిపూజ
- మున్సిపల్ ఓటమికి కారణాలు తెలుసుకుంటున్నాం
- టడిపిలో వర్గవిభేదాలు లేవు ఎమ్మెల్యేకు సహాకరిస్తాం
- నంద్యాల ఎం.పి. డాక్టర్.బైరెడ్డి శబరి

నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:
రాష్ట్రంలో ఇంకా 30 ఏళ్ళ వరకు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు నమ్ముతున్నారని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఎం.పి. డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం పట్టణంలోని జమ్మిచెట్టు వద్ద నూతనంగా నిర్మించే శివాయలయానికి భూమిపూజ చేశారు. అనంతరం టిడిపి కౌన్సిలర్లుగా ఎన్నిక అయిన జి.బాస్కర్‌రెడ్డి, విజయలక్ష్మి లను ఎంపి వారి ఇళ్ళకు వెళ్ళి అభినందించారు. గెలుపొందిన కౌన్సిలర్లు టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి వర్గం నుంచి బైరెడ్డి వర్గం చేరారు. వారు ఎం.పి.కి ఘనస్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎం.పి. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు వర్గ విభేదాలు పక్కనపెట్టి అందరు కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యేకు పూర్తి సహాయ సహకారాలు అంధిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 24 గంటలు ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రంలో నిరుద్యోగులను ఆదుకునేందుకు ఇటీవల జరిగిన సమ్మిట్‌లో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు బడా పారిశ్రామిక



వేత్తలు ఉత్సాహం చూపారని ఇదంత ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ పై వారికి ఉన్న నమ్మకం అని, ఒకప్పుడు రాళ్ళ సీమగా ఉన్న రాయలసీమను పారిశ్రామిక హబ్ మారుస్తున్నామని ఎం.పి. తెలిపారు.
సంక్షేమంతో పాటు వైజాక్, ఉత్తరాంధ్ర అనం తపురం నంద్యాల ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని ఎం.పి.తెలిపారు. నందికొట్కూరు మున్సిపల్ ఎన్నికలలో సమన్వయం లోపించి ఓటమి చెందామని ఇందుకుగల కారణాలపై చర్చించి సరిదిద్దుకొని అందరు కలిసి ముందుకు వెళుతామని ఎం.పి. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి కోసం అవస్థలు.. స్పందించని అధికారులు..!

కొత్తపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్తఃి
గోకవరం గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం మహిళలు, వృద్దులు నానా అవస్థలు పడుతున్నారు. రోజు వారి అవసరాలకు సరిపడ నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తాగునీటి కోసం అర కిలోమీటరు దూరంలో ఉన్న పొలాల్లోని వ్యవసాయ బోరు బావులపై అధారపడాల్సి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. వేసవి కాలంలో నీటి అవసరాలు మరింత పెరిగే అకాశం ఉండడంతో సమస్య తీవ్రతరం కాకముందే అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు గోకవరం గ్రామం సందర్శించి తాగునీటి సమస్యను పరిశీలించి అవసరమైతే



ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. శాశ్వత పరిష్కారం కోసం బోర్లు, పైపులైన్ మరమ్మత్తులు చేపటి ట్ల గ్రామానికి నిరంతర తాగునీటికి సరఫరా కల్పించాలని కోరుతున్నారు. ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

పంచాయితీ ఎన్నికలపై కార్యకర్తల సమావేశం

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కొలిమిగుండ్ల, నవంబర్ 16, ప్రభాతవార్తఃి
కొలిమిగుండ్ల మండలంలో ఎర్రబోతుల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పంచాయితీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డి సంయుక్తంగా గ్రామాల పార్టీ నాయకులతో సర్పంచ్‌గా పోటీచేయాలనుకుంటున్న పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. టీడీపీకి వైఎసా ్సర్‌సీపీ అభ్యర్థులు గట్టిపోటీ ఇవ్వాలని, వైఎసా ్సర్‌సీపీ అభ్యర్థులకు అన్నివిధాల అండగా నిలుస్తామని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు అంతర్గత విభేదాలున్న కూడ పక్కనపెట్టి వైసీపీ బలపరిచిన అభ్యర్థిని ఐక ్యమత్యం పోరాటి అభ్యర్థి విజయానికి కృషిచే యాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్నిగ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



02 page 22_02 page 22.qxd 11/16/2026 10:32 PM Page 1

అంధుల పాఠశాలకు 200 ప్యాకెట్ల బియ్యం అందజేత

: రూ.9 లక్షల విలువైన నంద్యాల సోనా మసూరి పాత బియ్యం పంపిణీ
: తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆరేళ్లుగా అనాథాశ్రమాలకు బియ్యం వితరణ
: బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సేవాభావం

బనగానపల్లె, నవంబర్ 16, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి రూ.9 లక్షల విలువైన 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యాన్ని అందజేసి అంధ విద్యార్థులకు అండగా నిలిచారు. సోమవారం లారీ ద్వారా ఈ బియ్యాన్ని పాఠశాలకు పంపించారు.తన తల్లిదండ్రులైన కే.శే. బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం గత ఐదేళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ అనాథాశ్రమాలకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేస్తూ వస్తున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆరో సంవత్సరం కూడా తన సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, హైదరాబాద్‌లో ప్రముఖ నేత్ర వైద్యులు పద్మశ్రీ డాక్టర్ ఏ. సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు 200 ప్యాకెట్ల బియ్యాన్ని పంపించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ సుమారు 33 ఏళ్ల క్రితం పద్మశ్రీ డాక్టర్ ఏ. సాయిబాబా గౌడ్ దేవనార్ అంధుల ఉచిత పాఠశాలను స్థాపించారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అంధ విద్యార్థులను చేరదీసి ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి సైన్స్ లేబొరేటరీ, కంప్యూటర్ విద్యతో పాటు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకున్న 87 మంది అంధులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండడం ఎంతో గర్వకారణమన్నారు. తాను స్వయంగా పాఠశాలను సందర్శించిన అనంతరం అక్కడి విద్యార్థులకు తన వంతుగా సహాయం చేయాలనే సదుద్దేశంతో గత సంవత్సరం కూడా 10 టన్నుల పాత బియ్యాన్ని అందజేసినట్లు గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరోసారి 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యాన్ని పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మీ అందరి సహకారం నాపై ఉంచండి
బొమ్మన రమాకాంత్ రెడ్డి

వెల్దుర్తి,నవంబర్16, ప్రభాతవార్త మీ అందరి సహకారం నాపై ఉండాలని వెల్దుర్తి సొసైటీ చైర్మన్, వెల్దుర్తి సర్పంచ్ అభ్యర్థి బొమ్మన రమాకాంత్ రెడ్డి అన్నారు. వెల్దుర్తి గ్రామ ప్రజల కోసం తన తండ్రి కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి కష్టపడిన విషయం ప్రజలందరికి తెలుసన్నారు.పట్టణంలోని పలు వార్డుల్లో రమాకాంత్ రెడ్డి అన్ని వర్గాల వారిని



పలకరించారు.అనారోగ్యంకు గురి అయిన వారిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్, చిన్న గోపాల్ గౌడ్, రాఘవేంద్ర, మైనార్టీ నాయకులు ఉస్మాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు

గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా..
అవకాశం కల్పించండి



కౌతాళం, నవంబర్ 16, ప్రభాతవార్త:
కౌతాళం మండల కేంద్రంలోని పింజారి వీధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప సతీమణి, సర్పంచ్ అభ్యర్థి జి. శ్రియకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి తనకు అవకాశం కల్పించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నూరాణి మసీదు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు గ్రామ ప్రజలు తనకు మద్దతుగా నిలిచి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ మరింత సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణం చేపడతానని, స్మశానవాటికకు వెళ్లేందుకు తన సొంత స్థలం నుంచి దారి కల్పిస్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని జి. శ్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చౌదరి బసవ, కాశీ విశ్వనాథ, మల్లి స్వామి, సుబ్రమణ్యం రాజు, చిరంజీవి, మంజు, సిద్ధ, జనసేన రామంజి, రాంబాబు, రాజబాబు, రైమాన్, భీమయ్య, నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞానాన్ని అందించే బాండాగారాలు
- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



పగిడ్యాల, నవంబరు 16,ప్రభాతవార్త : గ్రంథాలయాలు జ్ఞానానిన అందించే బాండాగారాలనీ గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో బాగంగాగ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు రంగనాథన్ ,పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యమొదలగు వారి చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగానివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ వారుచేసిన ఉద్యమఫలింగా నేడు ఎంతోమందికి గ్రంథాలయాలు జ్ఞానాన్ని అందించే బండాగారంలా ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రంథాలయ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మతగేరి సర్పంచ్ అభ్యర్థిగా శ్రీవాణి నామినేషన్
- మద్దతు తెలిపిన టీడీపీ నేతలు

హొళగుంద, నవంబరు 16, ప్రభాతవార్త: మండలంలోని సులువాయి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రాఘవేంద్రచౌదరి సతీమణి శ్రీవాణి సమ్మతగేరి గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ సోమవారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు మద్దతుగా సులువాయి గ్రామం నుంచి టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేయించారు. రాఘవేంద్రచౌదరి నాయకత్వానికి మద్దతుగా నిలుస్తూ, ఆయన సతీమణి శ్రీవాణిని సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచు అభ్యర్థిని శ్రీవాణి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తలిఇపారు.



రెండోరోజు 59 నామినేషన్లు దాఖలు
- 120 వార్డు మెంబర్లు నామినేషన్లు దాఖలు



హొళగుంద, నవంబరు 16, ప్రభాతవార్త; హొళగుంద మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు రెండోరోజు సోమవారం సర్పంచు, వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆశావహులు ఉత్సాహంగా ముందుకొచ్చి తమ నామినేషన్ పత్రాలను సంబంధిత కేంద్రాల్లో అధికారులకు సమర్పించారు. ఎల్లార్తి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో ఎల్లార్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎం.ఫకృమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ ప్రక్రియలో ఆమె కుమారుడు ఎం.మహబూబ్‌బాషా పాల్గొన్నారు. ఇదే గ్రామానికి చెందిన బోయ తిమ్మప్ప సతీమణి బోయ సునీత, బోయ మల్లికార్జున సతీమణి లక్ష్మి కూడా తమ నామినేషన్లను సమర్పించారు. చిన్నహ్యాట పంచాయతీ పరిధిలో వీరేంద్ర సతీమణి జి.అరుణ, నెరణికి గ్రామానికి చెందిన మల్లికార్జున, నెరణికితండాకు చెందిన రాజేష్‌నాయక్ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం సర్పంచుల నామినేషన్లు 59, 120 మంది వార్డు మెంబర్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీఓ సయ్యద్ ఉమర్ తెలిపారు. మంగళవారంతో నామినేషన్ దాఖలు చేసేందుకు ఆఖరి రోజు అని తెలిపారు.

జడ్పీ చైర్మన్ పదవికి అవకాశం కల్పించండి



తుగ్గలి,నవంబర్ 16,ప్రభాతవార్త:
కర్నూలు జడ్పీ చైర్మన్ పదవిలో తనకు అవకాశం కల్పించాలని తుగ్గలి జడ్పీటిసి మిద్దె గీతాకుమారి కోరారు. సోమవారం కర్నూలులో టిడిపి జోనల్ -5 ఇన్‌చార్జ్ పెళ్ళకూరు శ్రీనివాసరెడ్డిని టిడిపి నాయకుడు మిద్దె వెంకటేష్ యాదవ్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు. ఈ సంధర్భంగా జడ్పీటిసి గీతాకుమారి దంపతులు మాట్లాడుతు పార్టీ అభ్యున్నతి కోసం మొదటి నుంచి కష్టపడుతున్న యాదవ సామాజిక వర్గానికి నామినేటెడ్, స్థానిక సంస్థల పదవుల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. జిల్లా రాజకీయాల్లో తమ సామాజిక వర్గం కీలకంగా ఉందని, పార్టీ అభివృద్ధికి యాదవ సామాజిక వర్గంలోని నాయకులు, కార్యకర్తల సేవలను గుర్తించి కీలక పదవుల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీ చైర్మన్ భాధ్యతలు అప్పగిస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ బేటీలో టిడిపి సీనియర్ నాయకుడు బి.సి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు 320 నామినేషన్లు.. : ఎంపిడివో

రుద్రవరం,నవంబర్ 16,ప్రభాతవార్త:
రుద్రవరం మండలంలో ఈ నెల 26న జరగనున్న సర్పంచ్ వార్డు మెంబర్ల పోటీకి రెండవ రోజు 320 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపిడివో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతు రెండవ రోజు ఏడు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో సర్పంచ్ అబ్యర్తుల పోటీకి 75, వార్డు సభ్యుల అభ్యర్థుల పోటీకి 245 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆమె తెలిపారు.



నాడు అన్యాయం జరిగింది నేడు న్యాయం చేయండి
మాజీ ఎంపీపీ యల్ ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్



వెల్దుర్తి,నవంబర్16, ప్రభాతవార్త :
నాడు కాంగ్రెస్, వైకాపా కుట్రలకు తన సతీమణి ఎల్ఈ పుష్పావతి సర్పంచిగా గెలిచిన 2 ఓట్లతో ఓడిపోయినట్లు చేశారని మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు యల్.ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని 15 వ వార్డులో మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ తిరుగుతూ తన భార్య ఎల్. ఈ. పుష్పావతిని వెల్దుర్తి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దింపినట్లు ప్రజలకు తెలిపారు. ప్రజలందరూ ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూలరాముడు,నాయకంటి గిడ్డయ్య, హరి, రాజేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

వగరూరు టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా అబ్దుల్



మంత్రాలయం, నవంబరు 16, ప్రభాతవార్త;
మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన సీనియర్ మైనార్టీ నాయకులు అబ్దుల్ తన అనుచరులతో పాలకుర్తి తిక్కారెడ్డి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో వగరూరు టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా పాలకుర్తి తిక్కారెడ్డి అబ్దుల్ పేరును ఖరారు చేశారు. అనంతరం ప్రతిఒక్కరూ తమ అమూల్యమనే ఓటును అబ్దుల్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం


మంత్రాలయం, నవంబరు 16, ప్రభాతవార్త; మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి బోయ మోరే ఉసేనమ్మ(65) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమెకు మోరే గోపాల్ కుమారుడు ఉన్నాడు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు నగదును అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ టీడీపీ నాయకులు పోలి వీరేష్, న్యాయవాది విజయ్‌కుమార్, పోలి శివ, ఎంపీటీసీలు సంగటి బాలరాజు, కోసిగి చిన్న ఉసేని, బండ్రాళ్ల నరసింహులు, జనసేన యేసేపు, పోలి జోల్లయ్య తదితరులు ఉన్నారు.

శివలింగానికి వెండి విభూతిపట్టి సమర్పణ

మంత్రాలయం, నవంబరు 16, ప్రభాతవార్త;
కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పాత ఊరు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో భక్తిభావం వెల్లివిరిసింది. శివాలయం వెలుపల ఉన్న శివలింగానికి కుప్పా నారాయణశెట్టి దంపతులు వెండి విభూతిపట్టి, కళ్లు, మీసాలు అందించి మొక్కు తీర్చుకున్నారు. ఆలయ అర్చకుడు రుద్రయ్యస్వామికి అందజేశారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.



వృక్షయజ్ఞం ఆధ్వర్యంలో మొక్కలు పంపిణి



**ఆళ్లగడ్డ, నవంబర్ 16, ప్రభాతవార్తఃఃః

03 page 22_03 page 22.qxd 11/16/2026 10:35 PM Page 1

పంచాయతీ ఎన్నికలకు రెండో విడత నోటిఫికేషన్..

- 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ..
- 19న ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంపికకు సర్వం సిద్ధం..
- 29న సర్పంచ్ స్థానాలకు పోలింగ్, ఫలితాలు
: ఎంపీడీవో మహాబూబ్ బాషా..

కోసిగి, నవంబరు 16, ప్రభాతవార్త :

గ్రామీన రాజకీయాల్లో కీలకమైన పంచాయతీ ఎన్నికల సమరానికి నేటితో తెర లేవనుంది.. కోసిగి మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం రెండో విడత నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంపీడీవో మహాబూబ్ బాషా తెలిపారు..ఈ సందర్భంగా ఆయన ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు.. ఈ నెల 18, 19, 20 తేదీలలో అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందనా న్నారు.. 21న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, తిరస్కరణకు గురైన వాటిపై 22న అప్పీల్ చేసుకోవచ్చునని తెలిపారు.. ఇక 23న ఆ అప్పీళ్లను పరిష్కరిస్తారన్నారు.. నామినేషన్లు ఉపసంహరణకు 24వ తేదీతో గడువు ముగుస్తుందని అదే రోజు పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు.. ఈ నెల 29న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారని తెలిపారు..



నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు:

అభ్యర్థుల సౌకర్యార్థం నామినేషన్ల స్వీకరణకు క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహాబూబ్‌బాషా వివరించారు..మేజరు గ్రామ పంచాయితీకి సంబందించి కోసిగిలోని పంచాయతీ కార్యాలయంలో ఉంటుందని, అలాగే వందగల్లు, నేలకోసిగి, చిర్తనకల్లు పంచాయతీలకు కోసిగిలోని వెలుగు కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందనా న్నారు.. అలాగే జుమ్మలదిన్నె, గౌడగల్లు, మూగలదొడ్డి పంచాయతీలకు కోసిగిలోని 4వ సచివాలయంలో ఉంటుందనా న్నారు.. ఇక సజ్జలగుడ్డం, జంపాపురం, ఐరన్‌గల్లు గ్రామాలకు జంపాపురంలోని పంచాయతీ కార్యాలయంలో, పెద్ద భూంపల్లి, చిన్నభూంపల్లి , డి.బెళగల్ పంచాయితీలకు డి.బెళగల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పల్లెపాడు, చింతకుంట గ్రామాలకు సంబందించి పల్లెపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో, సాతనూరు, అగసనూరు, తుమ్మిగనూరు గ్రామ పంచాయతీలకు సాతనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఇక కందుకూరు, కడదొడ్డి, అర్లబండ, గ్రామ పంచాయితీలు కందుకూరు పంచాయతీ కార్యాలయంలో ఉంటుందని, దుద్ది, కోలామన్‌పేట, కామన్ దొడ్డి గ్రామ పంచాయ తీలకు దుద్ది గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారని తెలిపారు..

19న ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు:

మరోవైపు కోసిగి మండల పరిషత్ పీఠాన్ని అధిష్ఠించే ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలను ఈ నెల 19వ తేది గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాషా తెలిపారు.. మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులందరూ ఈ ఎన్నికకు హాజరు కావాలని ఇప్పటికే నోటీసులు పంపించామనా న్నారు.. కోసిగిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల రిటరి న్నింగ్ అధికారి డాక్టర్ లోకరాజు, ఇతర ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ ఎన్నిక ప్రక్రియ పూర్తి నిష్పక్షపాతంగా ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఎంపీడీవో స్పష్టం చేసారు..

యాగంటి బసవన్న గోశాలలో కార్తీక సోమవారం

: అన్నదానం భక్తులకు అన్నదానం నిర్వహించిన గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు



బనగానపల్లె, నవంబర్ 16 ప్రభాతవార్త :

ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని బసవన్న గోశాలలో కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక సోమవారం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా బసవన్న గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉదయం నుంచి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి, వై. మనోహర్ రెడ్డి, బండి చిన్న పుల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పాతపాడు గడ్డం రామిరెడ్డి, వెంకట రాముడు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూమండలంలోని తన స్వగ్రామమైన పండ్లాపురంలో గత కొన్ని సంవత్సరాలుగా 100కు పైగా గోవులను పెంచుతూ సంరక్షిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 2020 సంవత్సరం నుంచి యాగంటి సమీపంలో బసవన్న గోశాలను నిర్మించి, గోవుల సంరక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గోశాలలో దాదాపు 250 గోవులు ఉన్నాయని, గోవుల సంరక్షణే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామివారి అనుగ్రహంతో పాటు నందవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో గోసేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బసవన్న గోశాలలోని గోవుల పాలతో భక్తులు యాగంటి స్వామివారికి అభిషేకాలు నిర్వహించేందుకు పాలను తీసుకెళ్తున్నారని వివరించారు. అంతేకాకుండా తల్లిపాలు అందుబాటులో లేని చిన్నారులకు గోవుపాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయనే ఉద్దేశంతో పలువురు ప్రజలు గోశాలకు వచ్చి పాలు తీసుకెళ్తున్నారని తెలిపారు. గోవుపాలు అవసరమైన వారు బసవన్న గోశాలను సంప్రదించి పొందవచ్చని ఆయన కోరారు. కార్తీక సోమవారం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి యాగంటికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని బుర్ర వెంకటేశ్వర్లు తెలిపారు.

శ్రీ దుర్గా భోగేశ్వరస్వామివారిని.. దర్శించుకున్న డీఆర్‌వో



గడివేముల, నవంబరు 16, ప్రభాతవార్త:

మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన గల శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు పంచమకోనేరులో స్నామాచరించి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి, శ్రీ దుర్గాసమేత భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే డీఆర్వో రామునాయక్, ఏఓ. శుభాకర్‌రావులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి అభిషేకం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మలు అతిథి మర్యాదలతో వారిని సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో విద్యార్థులకు దోమతెరలు పంపిణి



ఆళ్లగడ్డ, నవంబర్ 16, ప్రభాతవార్తః

మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణలో భాగంగా సోమవారం అహోబిలం ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.లిఖీత్‌రెడ్డి, ఎల్ ఎల్ ఐ ఎన్ (లాంగ్ లాస్టింగ్ ఇన్సెక్టిసైడల్ నెట్స్) దోమతెరలు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమతెరలు కేవలం దోమలు రాకుండ అపడమే కాకుండా వాటిపై ఉండే మందు వల్ల దోమలు చనిపోతాయన్నారు. విద్యార్థులందరు ప్రతిరోజు రాత్రి తప్పనిసరిగా దోమతెర కట్టుకొని పడుకోవాలని దోమతెరను సబ్బుతో వేడి నీటితో కడగరాదని నీడలోనే ఆరబెట్టాలని సూచించారు. దోమతెరలను వాడడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి సంపూర్ణ రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ శివచంద్రారెడ్డి, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్‌కుమార్, ఆరోగ్యకార్యకర్తలు రామ రావు, లక్ష్మికళ, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాలకు పోటెత్తిన జనం

- సర్వేర విశ్వేర ఆలయం వద్ద మన ఊరు మన గుడి అన్నదానం
- నాగలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 వేలు విరాళం



బేతంచెర్ల, నవంబర్ 16, ప్రభాతవార్తః హిందూవులు అధ్యాత్మిక చింతనకు పవిత్ర మాసాలుగా భావించే మాసంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్తీకమాసంలో సోమవారం శైవక్షేత్రాలు భక్తులతో కిట కిటలాడాయి. మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీముచ్చట్ల మల్లికార్జునస్వామి సిద్దేశ్వరస్వామి ఆలయాలతో పాటు బుగ్గానిపల్లెలో వెలసిన బ్రహ్మసూత్ర శ్రీనాగలింగేశ్వరస్వామి, ఎంబాయి భోగేశ్వర రామలింగేశ్వరస్వామి, బుగ్గానిపల్లె రైల్వేస్టేషన్ వద్ద వున్న సర్వేర విశ్వేరస్వామి ఆలయాలతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. అయా ఆలయాల నందు అర్చకులు తెల్లవారు జాము నుండే స్వామివారికి క్షీరాభిషేకం, జలాభిషేకం, నెయ్యి అభిషేకాలతో భిల్వాపత్రాలను సమర్పిస్తూ అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. బుగ్గానిపల్లె బ్రహ్మసూత్ర నాగలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం అదే గ్రామానికి బాలినేని చెన్నయ్య నాయుడు దంపతులు రూ.10 వేల విరాళం ధర్మకర్త చిన్ని శేషఫణి శెట్టికి అందజేశారు. అలాగే బుగ్గానిపల్లె రైల్వేస్టేషన్ వద్ద ఉన్న సర్వేర విశ్వేరస్వామి ఆలయానికి దర్శనార్థం వచ్చిన భక్తులకు మన ఊరు మన గుడి ప్రతినిధులు అన్నదానం చేశారు. అయా కార్యక్రమాల్లో ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సేవాభావంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

- నామినేషన్ వేసిన మిఠాయి వేణుకుమార్



దేవనకొండ, నవంబరు 16,ప్రభాతవార్త:

సేవాభావంతో దేవనకొండ గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మిఠాయి వేణుకుమార్ అన్నారు. సోమవారం దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి వడ్డేగేరి మీదుగా గ్రామ పెద్దలు, మద్దతుదారులతో, మహిళలతో ప్రధాన రహదారులగుండా భారీగా ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామ పంచాయతీకి మంజూరు చేసే నిధుల నుంచి కృషి చేస్తానన్నారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామపెద్దలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. తనపై నమ్మకంతో మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి విజయాన్ని అందించాలని గ్రామ ప్రజలను కోరారు.

పచ్చళ్ళ విరాళం



శ్రీశైలం ప్రాజెక్టు,నవంబర్ 16, ప్రభాతవార్త :

దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణకు సోమవారం నాడు ఆర్. తేజేశ్వర్, కర్నూలు కె. నరేంద్రరెడ్డి, హైదరాబాద్, యం. చంద్రశేఖరగౌడ్, హైదరాబాదు వారు పలురకాల పచ్చళ్ళను విరాళంగా సమర్పించారు.వీరు 500 కేజీల పండుమిర్చి, 1000 కేజీల మామిడికాయ పచ్చళ్ళను అన్నప్రసాదవితరణకు అందజేయబడింది.ఈ పచ్చళ్ళను అన్నప్రసాద వితరణలో భక్తులకు వడ్డించేందుకు దాతలు అందజేయడం జరిగింది. వీటి విలువ సుమారు రూ. 3.60 లక్షల దాకా ఉంటుందని దాతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో అన్నప్రసాదవితరణ సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరియానాయక్, పర్యవేక్షకులు సి.హెచ్. కోమలి, అన్నప్రసాదవితరణ గుమాస్తా యం. చంద్రశేఖరరెడ్డి తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



ఆళ్లగడ్డ, నవంబర్ 16, ప్రభాతవార్తః రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతి రత్నకుమారికి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మున్నా, కార్యదర్శి లతీఫ్‌లు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామని చెబుతున్నప్పటికి బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు కళాశాలల యాజమాన్యాల ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించే కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దస్తగిరి, సంతోష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయ ఉద్యమ యోధులకు నివాళి



పాములపాడు, నవంబర్ 16, ప్రభాతవార్తః

జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పాములపాడు శాఖ గ్రంధాలయం నందు గ్రంధాలయ అధికారి సీవీ కృష్ణారెడ్డి గ్రంధాలయ ఉద్యమ యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న డా.అయ్యేంకి వెంకట రమణయ్య, పోతూరి నాగభూషణం, గాడిచెర్ల హరి సర్వోత్తమరావు, డా.ఎస్ఆర్ రంగనాథ్‌లు గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొని గ్రంధాలయ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషిచేశారని పేర్కొన్నారు. సమాజానికి గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోపడతాయని గ్రంధాలయాలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠకులు రాము గౌడ్, వీరన్న, పరమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళా మృతి

- ఆర్థికసాయం అందించిన సింగపూరు తెలుగుసమాజం అధ్యక్షులు టేకూరి నాగేశ్వర్‌రావు



పాములపాడు, నవంబర్ 16, ప్రభాతవార్తః

పాములపాడు మండలం జూటూరు మజరా గ్రామం అయిన కోల్స్ ఆనందాపురంకు చెందిన యశోదమ్మ (30) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జూజూరు ఎంపీటీసీ టేకూరి రామసుబ్బమ్మ కుమారుడు సింగపూరు తెలుగు సమాజం అధ్యక్షులు టేకూరి నాగేశ్వర్‌రావు యశోదమ్మ మృతికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. అనారోగ్యంతో చిన్న వయసులో చనిపోవడం బాధకరమని కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నాయిని కృష్ణయ్య, నాయిని మధుసూధన్‌రావు, అబ్దుల్ హఫీజ్, చంద్రపాల్, యోహను, యాకోబు, సునీల్, జైపాల్, అర్జున్‌గౌడ్, మనోహర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లగుమ్మి సర్పంచ్ అభ్యర్థిగా మురసాని నాగలక్ష్మమ్మ



వెల్దుర్తి,నవంబర్16, ప్రభాతవార్త :

కీర్తిశేషులు మురసాని నాగేశ్వరరెడ్డి సతీమణి నాగలక్ష్మమ్మ వెల్దుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు టీడీపీ యువనాయకుడు మురసాని అజయ్ కుమార్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సహకారంతో జిల్లా టీడీపీ నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు.నాడు గ్రామ ప్రజల మేలు కోసం సర్పంచ్ ఏకగ్రీవం కోసం సహకరించాము.నేడు సర్పంచ్ యుఆర్ రావడంతో మా కుటుంబానికి ఏకగ్రీవంకు సహకారం అందించాలని కోరారు. సర్పంచ్ గా గెలవగానే హాస్పిటల్, రామాలయం నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

బోల్తా పడ్డ పశుగ్రాసం ట్రాక్టర్

- డ్రైవర్‌కు స్వల్పగాయాలు



గోనెగండ్ల,నవంబరు,16,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గోనెగండ్ల నుంచి గంజహళ్లికి వెళ్లే రహదారి గుంతలమయం కారణంగా సోమవారం పశుగ్రాసంతో వెలుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ప్రమాదం ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి.ఆస్పరి మండలం కారుమంచి గ్రామానికి చెందిన రైతు తమ పశువులకు గ్రాసం కోసం గోనెగండ్లలోని ఒక రైతు నుంచి వేరుశనగ గ్రాసం కొనుగోలు చేసి ట్రాక్టర్‌పై కారుమంచి గ్రామానికి గ్రాసంను తీసుకొని గంజహళ్లి మీదగా కారుమంచికి పోయేందుకు ప్రయాణమయ్యారు.అయితే గోనెగ ండ్ల నుంచి గంజహళ్లికి వెళ్లే రోడ్డు గుంతమయం అయింది.అయితే బారీగుంతను డ్రైవర్ గమనించక పోవడంతో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పై పడిపోయింది.దీంతో ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్పగాయాలయింది.ఇప్పటికైన ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి గుంత పడిన గోనెగండ్ల గంజహళ్లి రోడ్డుకు మర్మత్తులు చేయాలని అలాగే రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి కాలువను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

రబీ పంటలపై రైతులకు అవగాహన



నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:

మండల పరిధిలోని మల్యాల గ్రామంలో ఆత్మ సౌజన్యంతో రైతులకు రబీ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాంతీయ పరిశోధన స్థానం నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.జె.మంజునాథ్, డిఆర్ఎ వ్యవసాయ అధికారి కె.వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ఎలినో ప్రభావం మీద అలాగే రబీ పంటలపై రైతులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఏఈవోలు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం కల్పించండి

తుగ్గలి,నవంబర్ 16,ప్రభాతవార్త:



మండలంలోని పగిడిరాయి గ్రామ అభివృద్ధికి తమ కుటుంబం చేసిన సేవలను గుర్తించి సర్పంచ్ ఎన్నికల్లో తనను ఆదరించాలని పగిడిరాయి సర్పంచ్ అభ్యర్థి టిడిపి సీనియర్ నేత పి.ఈశ్వర్‌రెడ్డి కోరారు. గతంలో తమ కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులుగా ఉన్నప్పుడు పగిడిరాయి, బొల్లవానిపల్లె, పి.కొత్తూరు గ్రామాల్లో సీమెంట్ రోడ్లు,తాగునీటి పైపులైన్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయించామన్నారు. భూగర్భ జలాల పెంపు, సాగునీటిఅవసరాల కోసం చెక్‌డ్యాంల నిర్మాణానికి ఎంతగానో కృషి చేశామని అని ఆయన తెలిపారు. విద్యా వైద్యరంగాల అభివృద్ధికి లక్షల రూపాయల విలువైన స్థలాలను ఉచితంగా అంధించామని, తనకు గ్రామ సర్పంచ్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతానని హామీ ఇచ్చారు. గతంలో చేసిన పనులను పరిశీలించి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు కూటమికే ఉంది

నంద్యాల నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోయిలకుంట్లలో సంజామల మండల ఎన్డీఏకూటమి ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఎన్డీఏకూటమి పార్టీలకే ఉందని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కోయిలకుంట్ల టీడీపీ కార్యాలయంలో సంజామల మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సమర్థులైన అభ్యర్థుల ఎంపిక, కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం తదితర



అంశాలపై నాయకులతో చర్చించారు. ఎన్నికల కార్యాచరణను ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చోటుచేసుకున్న అరాచకాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని మంత్రి పేర్కొన్నారు. గత పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు.రానున్న పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. కూటమి పార్టీల నాయకుల మధ్య పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

: ।। మండలాల్లోని 195 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

నంద్యాల, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి :

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నంద్యాల జిల్లాలోని 11 మండలాల పరిధిలో ఉన్న 195 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బనగానపల్లి, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, వెలుగోడు, మహానంది, ఆత్మకూరు, బండి ఆత్మకూరు, పాణ్యం, గడివేముల మండలాల్లోని 195 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 1,982 వార్డులకు సంబంధించి 2,108 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబరు 18న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, నవంబరు 20తో ముగుస్తుంది. నవంబరు 21న నామినేషన్ల పరిశీలన, 22న అప్పీళ్ల దాఖలు, 23న అప్పీళ్ల పరిష్కారం, 24న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబరు 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. అవసరమైన చోట నవంబరు 30న రీపోలింగ్ నిర్వహిస్తారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు.

కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

: ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు



బనగానపల్లె, నవంబర్ 16, ప్రభాతవార్త:

పవిత్ర కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామివారిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన సతీమణి కాటసాని జయమ్మతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో కాటసాని రామిరెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మనోహర్ రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, నాటుసారా అరికట్టేందుకు విస్తృత తనిఖీలు



రుద్రవరం,నవంబర్ 16,ప్రభాతవార్త:


త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నాటుసారా సరఫరాను అరికట్టేందుకు ఆళ్ళగడ్డ ఎక్సైజ్‌శాఖ సి.ఐ.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సోమవారం మండల పరిధిలోని హరినగరం గ్రామంలో సి.ఐ.మాట్లాడుతు ఒకప్పుడు నాటుసారా కేంద్రంగా ఉన్న హరినగరం, తాండ, బాలస్వామి బాయి తాండ, అహోబిలం తదితర ప్రాంతాల్లో ఆళ్ళగడ్డ, కోయిలకుంట్ల, బనగానపల్లె, నంద్యాల ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, నంద్యాల డీటిఎఫ్ బృందంతో కలిసి సంయుక్తంగా క్లస్టర్ రైడ్స్ నిర్వహించగా ఎలాంటి అక్రమ మద్యం పట్టుబడలేదని ఆయన తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఇందులో బాగంగానే ఈ రోజు ఆళ్ళగడ్డ మరియు రుద్రవరం మండల పరిధిలో సారా కేసుల్లో ఉన్న 10 మంది పాత నేరస్తులను తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

రైతాంగాన్ని ఆదుకోండి.. ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించండి

-ఎం.పి. డాక్టర్.బైరెడ్డి శబరికి వినతి పత్రం

నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:

వివిధ కారణాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అలాగే ప్రత్యేక ప్యాకేజి ప్రకటించి, ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం, రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని కోరుతు నంద్యాల ఎం.పి.డా.బైరెడ్డి శబరికి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి. వెంకటేశ్వర్లు 29 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు 2026 ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షాభావంతో పంటలు నష్టపోయి రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్న నందికొట్కూరు ప్రాంత రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులను ఆదుకునేలా ఎం.పి. చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై ఎంపి మాట్లాడుతు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి న్యాయం జరిగేలా చూస్తానని ఎం.పి.హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షరాలు బీబీ, తాలుకా అధ్యక్షులు బి.లక్ష్మిదేవి, ముర్తుజావలి, స్వామన్న, శ్రీనివాసులు, గుంపుల త్యాగరాజు, వి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



రూ.11.70 కోట్ల నీటి పథకం.. అసంపూర్తి



- 10 ఏళ్లుగా పది గ్రామాల ప్రజలు అవస్థలు

కొత్తపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

పెద్ద గుమ్మడాపురంతో పాటు మరో 9 గ్రామాలకు మంచినీరు అందించేందుకు ప్రభుత్వం రూ.11.70 కోట్లతో కొత్తమాడుగుల సమీపంలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి (ఎస్‌డిబి) కింద మంచినీటి సరఫరా పథకాన్ని చేపట్టింది. 2015లో పైపులైన్, ట్యాంకు నిర్మాణం చేపట్టారు. 70 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయి. మిగిలిన 30 శాతం పనులు అలాగే నిలిచిపోయాయి. వాటర్ ప్లాంట్ భవనాలు సగంలోనే ఆగిపోయాయి. పెద్ద ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం కూడ పూర్తికాలేదు. పైకి ఇనుపచువ్వలు బయటకు కనిపిస్తు అలాగే ఉండిపోయాయి. పథక వివరాలు తెలిపేబోర్డు కూడ తుప్పుపట్టిపోయింది. శివపురం చెంచుగూడెం, శివపురం, కపిలేశ్వరం గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టారు. కానీ అవి కూడ నీరు లేక నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పది ఏళ్లు గడిచినా పథకం పూర్తికాలేదు. కోట్ల రూపాయలు ఖర్చుచేసినా నీరు రాకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తిచేసి గ్రామాలకు నిరంతర తాగునీటిని కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

డబ్ల్యూ గోవిందిన్నెలో వైసీపీని వీడి.. టీడీపీలోకి చేరికలు

ఆళ్లగడ్డ, నవంబర్ 16, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన పెద్దబోయిన శివ ప్రసాద్, బోనాల శంకరయ్య, శివరాముడు, సాంబశివరావు, కర్నాటి కృష్ణారెడ్డి, గుండుపాపల శంకరయ్య, శివరాముడు, సాంబశివుడు, పెద్ద జనార్థన్, ఓర్వకంటి శివరామయ్య, లక్ష్మయ్య, కొత్త దర్గా అలిషాలతో పాటు 20 కుటుంబాల వారికి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె



మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో అభివృద్ధి పనులు చూసి సిఎం చంద్రబాబు నాయుడు అమలుచేసిన పథకాలకు ఆకర్శితులై అనేకులు టీడీపీలోకి రావడం జరుగుతుందని ఆమె తెలిపారు.

అనుమానితుల ఇళ్లల్లో.. పోలీసుల సోదాలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం

- మంత్రాలయం సీఐ గిరిబాబు

మంత్రాలయం, నవంబరు 16, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని మంత్రలయం సీఐ గిరిబాబు, మాధవరం, మంత్రాలయం ఎస్ఐ విజయ్‌కుమార్, మల్లికార్జున అన్నారు. మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతమైన సొలహళ్లి (చౌటుపల్లి), మాలపల్లి గ్రామాల్లో ఎమ్మిగనూరు డీఎస్పీ ఎ.శ్రీనివాసులు పర్యవేక్షణలో అనుమానితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం మాలపల్లి గ్రామంలో ప్రజలతో సమావేశమై సీఐ గిరిబాబు మాట్లాడారు. సర్పంచ్, వార్డుమెంబర్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుశాఖ చర్యలు తీసకుంటుందన్నారు. ప్రశాంతమైన గ్రామంలో ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలను ఎవరైనా ఎన్నికల వేళ ఇబ్బందులకు గురి చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఎన్నికల రోజున పోలింగ్ బూతుల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా గుమిగూడి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని తెలిపారు. రికార్డులు సరిగా లేని 15 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.



మాండ్రశివానందరెడ్డిని ఘనంగా.. సన్మానించిన కురవ సంఘం నాయకులు

నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:

నందికొట్కూరు జడ్పీటిసి గా కురువ వెంకటేశ్వర్లు అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించిన టిడిపి పీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి లను అలాగే జడ్పీటిసి ఎన్నిక అయిన వెంకటేశ్వర్లును ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి , పాల సుంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం అల్లూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతు నియోజకవర్గంలో టిడిపి నాయకులు కురువ సంఘం వారికి అధిక ప్రాధాన్యత



ఇస్తు రాజకీయంగా ప్రోత్సాహిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా కురువ వెంకటేశ్వర్లుకు నామినేటెడ్ పదవులు ఇచ్చి మాండ్ర కుటుంబం ప్రోత్సాహించిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కె.సి.నాగన్న, తవుడు శ్రీనువాసులు, అల్లూరు మాజీ సర్పంచ్ నాగలక్ష్మయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకా ఎవరన్నది తేలని మేజరు సర్పంచ్ అభ్యర్థి..

- పార్టీ పరిశీలకుల చెంతకు చేరిన కోసిగి పంచాయితీ..

కోసిగి, నవంబరు 16, ప్రభాతవార్త :

కోసిగి మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ తరుపున ఎవరు పోటీలో ఉన్నారన్నది ఇంకాసస్పెన్స్‌గానే ఉంది.. కాగా టీడీపీ నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్దమవ్వగా, నియోజకవర్గ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఎవరన్నది ప్రకటించకపోవడంపై కోసిగి ప్రజలు, పార్టీ వర్గాలు పెదవి విరుస్తున్నాయి.. కోసిగి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పైయింటి ముత్తారెడ్డి, యువ నాయకులు చింతలగేని నర్సారెడ్డి, కొండనగేని వీరారెడ్డితో పాటు సంజీవగేని ఈరన్న,షోరూం వీరేష్‌లు పోటీకి సిద్ధంగా ఉన్నారు.. ఇదిలా ఉండగా పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో ఈ సమస్యను పరిష్కారించేందుకుముందుకు తీసుకెళ్తున్నారు.. అంతేకాక ఈ ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉంటామంటూ ఎవరికి వారే ప్రచారాలు కొనసాగిస్తున్నట్లుతెలుస్తోంది.. అయితే చింతలగేని నర్సారెడ్డికి ఇంచార్జీవర్యులు ఏడాది క్రితమే తనను సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండేందుకుహామి ఇచ్చారని చెప్పుకుంటున్నారు..అలాగే రెండు సార్లు టీడీపీ తరుపున మేజరు సర్పంచ్‌గా ఎని ్నకైన ముత్తారెడ్డి



కూడా తనకు గ్రామంలో అధిక శాతం ఓట్లు ఉన్నాయని కాబట్టి తనకే అవకాశం ఇస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది..చివరకు పార్టీ అభ్యర్థి అన్నది రేపు మాపు తెలియజేస్తామని చెప్పడంతో పార్టీ శ్రేణులు కాస్తా నిరాశ చెందినట్లు తెలుస్తోంది. ఒకపక్కరెండో విడత ఎని ్నకల నోటిఫికేషన్ ప్రకటించగా ఇప్పటికీ అభ్యర్థి పేరు ప్రకటించక పోవడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలుఆందోళన వ్యక్తం చేస్తునా ్నరు.. కాగా 18వ తేది నుండి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం అవుతున్నప్పటికీ అభ్యర్థి ఎవరన్నది ఇంకాతేలక పోవడంతో కోసిగిలో రాజకీయం కాస్తా గందరగోళంగా మారింది..ఏదీ ఏమైనా మేజరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎవరన్నది అధిష్టానమే నిర్ణయిస్తున్నట్లు సమాచారం..

బంగారు పేట సర్కిల్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

కర్నూలు అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్తః



నగరంలోని బంగారుపేట సర్కిల్ నందు సుమారు 45 సంవత్సరాల వయసు కలిగిన ఓ గర్తుతెలియని మగ వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అక్టోబరు 11వ తేదిన ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా ఏవరైనా గుర్తుపట్టినట్లయితే వెంటనే రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ అధికారులను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ఫెడల్ బోటింగ్ ఏర్పాటుకు పరిశీలన

: శ్రీమద్దిలేటి లక్ష్మినరసింహాస్వామి దేవస్థానం నందు ఫెడల్ బోటింగ్ ఏర్పాటుకు పరిశీలన



బేతంచెర్ల, నవంబర్ 16, ప్రభాతవార్తః

ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీమద్దిలేటి లక్ష్మినరసింహాస్వామి దేవస్థానాన్ని భక్తులకు మరింత అహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయశాఖ, పర్యాటక శాఖ సంయుక్తంగా ఫెడల్ బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసేందుకు అదికారులు సోమవారం పరిశీలించారు. ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాల్లో ఉప కమిషనర్ రామాంజనేయులుతో పాటు పర్యాటక శాఖ అధికారులు జి లక్ష్మినారాయణ, డా.సునీల్ కన్నా పరిశీలించడం జరిగింది. ఫెడల్ బోటింగ్ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాలను సమీక్షించి ప్రణాళికను రూపొందించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం పర్యాటకశాఖ అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఉప కమిషనర్ తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి జ్ఞాపికలను అందజేశారు.

చెరుకులపాడు శివాలయంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రత్యేక పూజలు



వెల్దుర్తి, నవంబర్16, ప్రభాతవార్త :

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా చెరుకులపాడు గ్రామంలోని శ్రీ శివాలయంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పరమశివునికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, పూలు, పండ్లతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉందని, ఆ పరమశివుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆకాంక్షించారు.

కలుగొట్ల గ్రామంలో చేతబడి

కర్నూలు సీటీ నవంబరు 16 ప్రభాతవార్త :

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామం వైయస్సార్సీపి కురువ చంద్రశేఖర్ వాళ్ళ ఇంటిదగ్గర గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో చేతబడి చేయడం జరిగినది ఎన్నికల్లో భయం ముందు వెనక్కి తగ్గడం కాదు, ప్రజల మధ్యకు వెళ్లడమే నిజమైన ధైర్యం. మన బలం కులం, పార్టీ లేదా నాయకత్వం కాదు ప్రజల నమ్మకమే. మేము ఓటమిని భయపడమని కాదు, ప్రజలే మనల్ని గుర్తిస్తారు, ప్రజలే మనల్ని గెలిపిస్తారని నమ్ముతాం. దమ్ము ఉంటే ప్రజల దగ్గరకు వెళ్లండి; గెలుపో ఓటమో ప్రజల తీర్పే అంతిమం." దీనికి ప్రజాస్వామ్యంలో ఓటర్ల స్వేచ్ఛాయుత తీర్పే అంతిమమని, ఫలితాలను శిరసావహించడమే రాజకీయ పరిణతి అని పత్రికా రచనల్లో కూడా విమర్శించారు.అర్ధరాత్రి చేతులు చేతుబడి చూపించడం రాజకీయం కాదు; పగలు ప్రజల ముందు నిలబడి వారి ఓటు కోరడమే ప్రజాస్వామ్యం. మనకు ధైర్యం ఉంటే ప్రజల దగ్గరకు వెళ్లండప్రజలే మన తీర్పు ఇస్తారని కలుగొట్ల కురువ సంఘం నాయకులు కురువ శివన్న తేలిపారు.

